::: "సుందరకాండ పఠనం" - కార్యక్రమ ప్రారంభంలో - 04.07.2021 :::

::: రచన :- శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యులు ::: గానం :- డా॥ మంగళంపల్లి బాలమురళీ కృష్ణ :::

01. పల్లవి : అతి సులభంబిది అందరి పాలికి ।
గతి ఇది శ్రీపతి కైంకర్యంబు ॥ ॥ అతి సులభం ॥

02. చరణం : పాల సముద్రము బలిమి దచ్చి కొని- ।
రాలరి దేవత అమృతమును ।
నాలుక నిదె హరినామపుటమృతము ।
యేల కానరో ఇహ పర సుఖము ॥ ॥ అతి సులభం ॥

03. చరణం : అడరి బాతిపడి అవని దేవతలు ।
బడినాయరు యజ్ఞ భాగాలకు ।
విడువక చేతిలో విష్ణు ప్రసాదము ।
కడగడి యైనది కానరుగాని ॥ ॥ అతి సులభం ॥

04. చరణం : యెక్కుదురు దిగుదురు ఏడులోకములు ।
పక్కన తపముల బడలుచును ।
చిక్కినాడు మతి శ్రీ వేంకటేశ్వరు- ।
డిక్కడి తుదిపద మెఱగరుగాని ॥ ॥ అతి సులభం ॥

- - -